ఇంటింటికీ సంక్షేమ పథకాలు

• కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని, కొడవలూరు మండలంలోని పాతవంగల్లు గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రూ.8.11 కోట్లు అందించినట్లు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. పాతవంగల్లులో శనివారం ఎమ్మెల్యే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 87,940 గడపలకు వెళ్లి ప్రజలతో మమేకమైనట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో నేరుగా ప్రతి గడపకు వెళ్లడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే అవకాశం లభించిందని తెలిపారు. ఎమ్మెల్యేలు ఇంటికే వచ్చి మీకు సమస్యలేమైనా ఉన్నాయా అని ప్రజలను అడుగుతుంటే వారు ఎంతో ఆనందిస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని కల్పించిన ముఖ్యమంత్రికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారని పేర్కొన్నారు.

మహిళాభ్యున్నతికి పెద్దపీట

అనంతరం పొదుపు మహిళలకు మంజూరైన రూ.67 లక్షల బ్యాంక్ రుణాల చెక్కులు, ముగ్గురు పొదుపు మహిళలకు జగనన్న గృహ నిర్మాణాల నిమిత్తం మంజూరైన రూ.1.05 లక్షల నగదును ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. మహిళాభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని తెలిపారు. పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఈ ప్రభుత్వమే మళ్లీ రావాలని మహిళా లోకమంతా ముక్తకంఠంతో కోరుకుంటోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎంపీడీఓ, తహసీల్దార్ పి.సుబ్రహ్మణ్యం, ఇ.రమాదేవి, ఎంఈఓ జి.వసంతకుమారి, ఏపీఎం ఎస్.రుక్మిణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచ్ బి.లక్ష్మీబాయి, ఎంపీటీసీ సభ్యుడు ఎన్.ప్రసాద్, నాయకులు బెజవాడ యుగంధర్‌సింగ్, శ్రీనివాసులురెడ్డి, శంకర్‌రెడ్డి, మునికృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పొదుపు మహిళలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

మాదక ద్రవ్యాలతో అనర్థాలు

ముత్తుకూరు: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని సెబ్ సీఐ బాలకృష్ణ తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలు, 'గుడ్ టచ్–బ్యాడ్ టచ్'లపై ముత్తుకూరులోని జెడ్పీ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే విలువైన భవిష్యత్ నాశనమవుతుందన్నారు. మాదక ద్రవ్యాలు విక్రయించినా, రవాణా చేసినా నేరమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి, మహిళా పోలీస్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ బాలకృష్ణ

వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా పూకోటి

పొదలకూరు: ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా పొదలకూరు పట్టణానికి చెందిన పూకోటి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. పూకోటి జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా, వైఎస్సార్‌సీపీ నాయకుడిగా విశేష సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా పూకోటి విలేకరులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రత్యేక ఆహ్వానితులు కేవీ శేషయ్య, జిల్లా అధ్యక్షుడు సజ్జ వెంకటసురేష్, మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నే నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



పూకోటి లక్ష్మీనారాయణ

క్లుప్తంగా

ఉచిత కంటి వైద్యశిబిరం



వెంకటాచలం: మండలంలోని కాకుటూరు వద్దనున్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో రెండో రోజు శనివారం ఎల్‌వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో వీఎస్‌యూ సోషల్ వర్క్ విభాగం, ఆంధ్ర విద్యార్థి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్యులు కంటికి సంబంధిత పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ కె.సునీత, డాక్టర్ మధుమతి, డాక్టర్ సుబ్బారెడ్డి, ఆంధ్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు తురకా ప్రసాద్, హైమావతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మర్లపాటి సుబ్రహ్మణ్యం, శ్రావణి, నాగేంద్ర, శ్యామ్ సుందర్‌రెడ్డి, గోపి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలకు అండగా ప్రభుత్వం



మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తోందని ముస్లిం మైనారిటీ నాయకుడు సయ్యద్ రఫీ తెలిపారు. మంత్రి కాకాణి ఆదేశాలతో 'హర్ దిల్ మే వైఎస్సార్.. హమ్ సబ్ జగన్ కే సాత్' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న మస్జిద్, దర్గాలను శనివారం మైనారిటీ నాయకులతో కలిసి సందర్శించారు. మనుబోలు, కొలనకుదురు, బద్దెవోలు, కాగితాలపూరు, మడమనూరు, అక్కంపేట, ముద్దుమూడి, వీరంపల్లి గ్రామాల్లోని మసీదులు, దర్గాల్లో మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై మైనారిటీ నాయకులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే ఖాదర్, సయ్యద్ హంజా హుస్సేని, నాగూర్, ఎస్‌కే దస్తగిరి, మునీర్ అహ్మద్, జలీల్‌బాషా తదితరులు ఉన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

కోవూరు(విడవలూరు): కోవూరు మాజీ ఏఎంసీ చైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం కొడలూరు మండలం టపాతోపు వద్ద ఉన్న విశ్వజనని బాలల ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం



కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి

నెల్లూరు(లీగల్): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవాసదన్ భవనంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూడో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి తేజోవతి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. మొత్తం 61 కేసులు పరిష్కారం అయ్యాయి. లబ్ధిదారులకు రూ.3.63 కోట్లను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వాణి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

నెల్లూరు(బారకాసు): రొట్టెల పండగ నేపథ్యంలో ఆత్మకూరు బస్టాండ్ పరిసరాల్లో వాహనాల అక్రమ పార్కింగ్‌లను తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. శనివారం ఆయన ట్రాఫిక్ పోలీస్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ కింద అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై అక్రమంగా పార్కింగ్ చేస్తుండడంపై వచ్చిన ఫిర్యాదును పరిశీలించారు. అనంతరం బారాషాహీద్ దర్గాలో రొట్టెల పండగ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ, పోలీస్, నగరపాలక సంస్థ అధికారులు, దర్గా కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఆర్థిక సాయం

నెల్లూరు(వేదాయపాళెం): రోడ్డు ప్రమాదంలో చేతిని కోల్పోయిన యువకుడు మస్తాన్‌కు టీ దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు రూ.15 వేలు ఆర్థిక సాయం చేసినట్లు ఫ్యూర్ స్మైల్స్ సేవా సంస్థ చైర్మన్ షేక్ పర్వీన్ తెలిపారు. సంతపేట కుక్కల గుంటలోని నూతనంగా ఏర్పాటు చేసిన దుకాణాన్ని శనివారం మస్తాన్ చేత ప్రారంభింపజేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

బంగారు హారం బహూకరణ

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన కామాక్షితాయి అమ్మవారికి దాతలు శనివారం బంగారు హారాన్ని బహూకరించారు. బెంగళూరుకు చెందిన చెన్నూరు నరేష్‌రెడ్డి – లక్ష్మి దంపతులు అమ్మవారికి 150 గ్రాముల బంగారు ఆభరణాన్ని అందజేసినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ పుట్టసుబ్రహ్మణ్యంనాయుడు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో యువ వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



బంగారు హారం అందజేస్తున్న దాతలు

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కోవూరు: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గృహ నిర్మాణశాఖ పీడీ ఎ.నాగరాజు సూచించారు. మండలంలోని కోవూరు నందలగుంట జగనన్న కాలనీ లేఅవుట్‌లో వివిధ దశల్లో ఉన్న గృహాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతగా చేపట్టి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఆయన వెంట ఏఈ కొండా మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ నాగరాజు

ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్ట్ ఆపన్నహస్తం



కొడవలూరు: చిన్నారులకు బాండ్లు అందజేసిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



కోవూరు: దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లను అందజేసిన నాయకులు

• చిన్నారులకు ఫిక్స్‌డ్ బాండ్లు అందజేసిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి
• ముగ్గురికి బ్యాటరీ సైకిళ్ల వితరణ

కొడవలూరు: తల్లిదండ్రులను కోల్పోయిన ఐదుగురు చిన్నారులకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.లక్ష సాయమందించారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా గత వారంలో ఎమ్మెల్యే కొడవలూరు మండలం కొత్తవంగల్లులో పర్యటించగా.. గ్రామానికి చెందిన చిట్టూరి తేజస్విని, వట్టికాల వెంకట్ కళ్యాణ్, వట్టికాల వివేక్ తల్లిదండ్రులిద్దర్నీ కోల్పోయారని, అదే గ్రామానికి చెందిన గాలి సాయిదీక్ష, గాలి లితిక్ తండ్రిని కోల్పోయారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఒక్కొక్కరికి రూ.20 వేల వంతున బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి ఆ బాండ్‌లను పాతవంగల్లులో శనివారం చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఎన్.ప్రసాద్, సర్పంచ్ బి.లక్ష్మీబాయి, నాయకులు చక్కా మనోహర్‌బాబు, వేములవెంకటేశ్వర్లు, చక్కా రామయ్య, వి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

బ్యాటరీ సైకిళ్ల అందజేత

కోవూరు: 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ముగ్గురు దివ్యాంగులు బ్యాటరీ సైకిల్ కావాలని ఎమ్మెల్యేను కోరడంతో ఎన్‌ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1.05 లక్షలతో ముగ్గురికి బ్యాటరీ సైకిళ్లు సమకూర్చారు. శనివారం కోవూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద పెళ్లకూరుకాలనీకి చెందిన చిత్తపల్లి గీత, శాంతినగర్‌కు చెందిన శ్రీనివాసరావు, గంగవరం గ్రామానికి చెందిన పొంగూరు శ్రీనివాసులుకు బ్యాటరీ సైకిళ్లు అందజేశారు. ఒక్కొక్కరికీ రూ.35 వేల విలువ చేసే బ్యాటరీ సైకిల్ అందజేసినట్లు డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. అడిగిన వెంటనే బ్యాటరీ సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్.రంజిత్‌కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

'సురక్ష'తో సమస్యల పరిష్కారం

ముత్తుకూరు: 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎంపీడీఓ ప్రత్యూష తెలిపారు. మండలంలోని దొరువులపాళెం సచివాలయంలో శనివారం జరిగిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, ఈపూరు సర్పంచ్ అనంతరాజు శౌరిధర్, సర్పంచ్ మీదూరు సునందమ్మ, ఉప సర్పంచ్ పర్రి రత్నయ్య, నాయకులు దువ్వూరు నిరంజన్‌రెడ్డి, మారంరెడ్డి విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల పంపిణీ

వెంకటాచలం: మండలంలోని పూడిపర్తి గ్రామంలో శనివారం 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి జనన, మరణ, కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలనే ఆలోచనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీడీఓ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డీసీసీబీ డైరెక్టర్ డక్కిలి రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు కోడూరు రఘునాథరెడ్డి, వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, సర్పంచ్ డక్కిలి శ్రావణి, వెడిచెర్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి వెళ్లి..

పొదలకూరు: లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి అవసరమైన సర్టిఫికెట్లను వలంటీర్ల ద్వారా అందజేస్తున్నట్లు ఎంపీడీఓ టి.నగేష్‌కుమారి తెలిపారు. మండలంలోని నల్లపాళెం(తాటిపర్తి బిట్–2), సూరాయపాళెం సచివాలయాల్లో శనివారం 'జగనన్న సురక్ష' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓతోపాటు తహసీల్దార్ కె.వీరవసంతరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రూపాయి ఖర్చు లేకుండా జనన, కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ పాయూరు లచ్చారెడ్డి, నాయకులు పలుకూరు పోలిరెడ్డి, పార్లపల్లి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా..

మనుబోలు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని సర్పంచ్ కంచి పద్మమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు చిట్టమూరు అనితమ్మ అన్నారు. మనుబోలులోని సచివాలయం–2 పరిధిలో శనివారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకృష్ణయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీపీ వజ్రమ్మ, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హరగోపాల్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, మహేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో..

కోవూరు: ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని డీఏఏబీ చైర్మన్ డి.నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని సచివాలయం–3 వద్ద శనివారం 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ రాష్ట్ర చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఏఏబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, తహసీల్దార్ పద్మజ, సచివాలయ మండల కన్వీనర్ ప్రసాద్, అనుబంధ విభాగాల నాయకులు శ్రీధర్, అనూప్‌రెడ్డి, ఉప సర్పంచ్ మైనుద్దీన్, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



కోవూరు: ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు



ముత్తుకూరు: మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రత్యూష



పొదలకూరు: నల్లపాళెం సచివాలయంలో..



మనుబోలులో..



వెంకటాచలం: లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

పెరిగిన నిమ్మధరలు



మార్కెట్‌కు వచ్చిన నిమ్మకాయలు

పొదలకూరు: ప్రస్తుతం రైతులు బిహార్ రాష్ట్రానికి నిమ్మ ఎగుమతులు చేస్తున్నారు. శ్రావణమాసం కారణంగా మూడు రోజులుగా నిమ్మ ధరలు పెరిగాయి. ఇటీవల పతనమైన నిమ్మమార్కెట్ కొంతవరకు పుంజుకుంది. ఫలితంగా కిలో నిమ్మకాయలు రూ.20 నుంచి రూ.38 పలుకుతున్నాయి. మూడు రోజుల ముందు వరకు కిలో రూ.15 నుంచి రూ.25 మాత్రమే పలికేవి. ఢిల్లీ మార్కెట్‌లోనూ డిమాండ్ తగ్గిపోయింది.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నేతన్నలు

పొదలకూరు: 'నేతన్న నేస్తం' పథకం ద్వారా లబ్ధి పొందిన చేనేత కార్మికులు పట్టణంలోని శ్రీచాముండేశ్వరీ అమ్మవారి ఆలయం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేనేత ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కోనం చినబ్రహ్మయ్య, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూకోటి లక్ష్మీనారాయణ, సర్వేపల్లి కన్వీనర్ పముజుల శంకరయ్య, మండల అధ్యక్షుడు సోమా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చీటింగ్ కేసు నమోదు

నెల్లూరు(క్రైమ్): ఓ వ్యక్తిని మోసగించిన కేసులో ముగ్గురు వ్యక్తులపై దర్గామిట్ట పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. సరస్వతి నగర్ భగత్ పాళెంలో విశ్రాంత పోలీస్ అధికారి కేవీ నారాయణ నివాసం ఉంటున్నారు. జీజీహెచ్‌లో పనిచేస్తున్న మురళి అతడికి స్నేహితుడు. ఈ ఏడాది మార్చిలో మురళి ఓ వ్యక్తితో కలిసి కారులో నారాయణ ఇంటికి వచ్చారు. మురళి తనతోపాటు వచ్చిన వ్యక్తి పి.శ్రీనివాసులు అని అతడి భార్యకు ఆరోగ్యం బాగోలేనందున కారును కుదువ పెట్టుకుని రూ.2.50 లక్షలు ఇవ్వాలని కోరారు. దీంతో నారాయణ రూ.2.50 లక్షలిచ్చి కారును స్వాధీనం చేసుకున్నారు. సదరు కారును తన ఇంటికి సమీపంలోని ఓ కార్యాలయం ముందు పార్క్ చేశాడు. ఈ క్రమంలో నారాయణకు ఓ వ్యక్తి ఫోన్ చేసి తన పేరు పి.శ్రీనివాసులు అని, కుదువ పెట్టుకున్న కారు తనదేనని చెప్పాడు. మురళి, అతని స్నేహితుడు పదిరోజుల క్రితం తన కారును బాడుగకు తీసుకెళ్లారని అప్పటి నుంచి వారు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, జీపీఎస్ ద్వారా కారు మీ ఆధీనంలో ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో నారాయణ జరిగిన విషయాన్ని తన స్నేహితుడైన మోషేకు తెలియజేశారు. దీంతో మోసపోయానని నారాయణ గ్రహించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుడు బ్రహ్మయ్య అతని స్వాధీనంలో ఉన్న కారు తనదంటూ దొంగతనంగా తీసుకెళ్లాడు. తనను మోసపూరిత మాటలతో మోసగించిన మురళి అతని స్నేహితుడు, తనకు తెలియకుండా కారును తీసుకెళ్లిన బ్రహ్మయ్యపై శనివారం బాధితుడు దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబులకు మూడురోజుల జైలు శిక్ష

నెల్లూరు(క్రైమ్): మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన పలువురు మందుబాబులకు మూడురోజుల జైలుశిక్ష విధిస్తూ శనివారం నెల్లూరులోని మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ లావణ్య తీర్పునిచ్చారు. వివరాలు.. ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలతో నగర ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మిద్దె నాగేశ్వరమ్మ తన సిబ్బందితో ఇటీవల నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 12 మందిపై కేసులు నమోదు చేశారు. వారిని శనివారం మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. అందరికీ అపరాధరుసుము, ముగ్గురికి మూడు రోజుల జైలుశిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ లావణ్య తీర్పునిచ్చారు. జైలుశిక్ష పడిన మందుబాబులను పోలీసు అధికారులు జిల్లా కేంద్ర కారాగారానికి తరలించారు.

ఎర్రగుంటలో రెండిళ్లలో చోరీ

వెంకటాచలం: మండలంలోని చవటపాళెం పంచాయతీ ఎర్రగుంటలో శుక్రవారం రాత్రి రెండిళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఎర్రగుంట గ్రామానికి చెందిన వలిపి వెంకటేశ్వర్లు ఇంటికి తాళం వేసి ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి డబ్బులు, బంగారు నగల కోసం వెతికారు. ఏమీ దొరక్కపోవడంతో పక్కనే ఉన్న మరో ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని గమనించి ఆ ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోని వస్తువులను దోచుకెళ్లారు. శనివారం ఉదయం వెంకటేశ్వర్లు తన ఇంటికి చేరుకోగా ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు క్లూస్ టీంను రప్పించి రెండిళ్లలో వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోదాదేవికి విశేష పూజలు

పొదలకూరు: పట్టణంలోని శ్రీలక్ష్మీ గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి జన్మనక్షత్రం సందర్భంగా శనివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల్‌సేవ నిర్వహించారు.